

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | నవంబర్ 19 2023 | www.navatelangana.com

గడ్డుకాలంలో కస్తూరి



- రాజేందర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థితో 'చేయి' కలపని సీనియర్లు
- అలకబూనిన ముంగి, జ్ఞానేశ్వర్
- పార్టీని వీడుతున్న కార్పొరేటర్లు
- ఎన్నికల ప్రచారానికి సీనియర్లు దూరం
- ఒంటరవుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్



రాజేంద్రనగర్ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్

రాష్ట్రంలో కాంగ్రెస్ హవా నడుస్తున్నా.. రాజేంద్రనగర్ మాత్రం పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ గూటికి చేరితే రాజేంద్రనగర్‌లో మాత్రం కాంగ్రెస్ ఖాళీ అవుతోంది. దానికి కారణం లేకపోలేదు. రాజేంద్రనగర్ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ వ్యవహార శైలియే కారణమని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. అభ్యర్థి ఎంపిక మొదలు.. ఇప్పటి వరకు సీనియర్లు గుర్రుగా ఉన్నారు. అందరినీ కలుపుకొని వెళ్లాల్సిన అభ్యర్థి ఒంటెద్దు పోకడలు పార్టీకి మరింత నష్టం కలిగిస్తున్నాయి. రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నాయి. రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులపై కథనం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

2



సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి పరిశోధనలే శ్రీకారం చుట్టాలి

- భారత వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఉదయ్ సింగ్ గౌతమ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

'సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి పరిశోధనలు శ్రీకారం చుట్టాలి. ప్రధాని మోడీ ఇటీవల భారత వ్యవసాయ పరిశోధన మండలికి దిశనిర్దేశం చేస్తూ రానున్న రోజులలో సుస్థిర వ్యవసాయ అభివద్ధి ప్రధానాంశంగా ఉండనుందని సూచించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలంటే పంటల వైవిద్ధీకరణను ప్రోత్సహించాలి. ఉద్యాన పంటలు అధిక ప్రాధాన్యని చ్చారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై రైతులకు శిక్షణ ఇవ్వాలి' అని భారత వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఉదయ్ సింగ్‌గౌతమ్ అన్నారు.

'మొక్కల ఆరోగ్య నిర్వహణ ఆవిష్కరణలు - సుస్థిరత' ప్రధాన అంశంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ

మిగతా 2లో...

యువతిపై కత్తితో ప్రేమోన్మాది దాడి

- తీవ్ర గాయాలపాలైన యువతి
- రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఘటన
- యువతి పరిస్థితి నిలకడ : వైద్యులు

వార్త మెయిన్ పేజీలో...

దోపిడీ వర్గాల ప్రతినిధులను ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- పేదల అభ్యర్థి పి.యాదయ్యను గెలిపించండి
- ఇబ్రహీంపట్నంలో జోరుగా ప్రచారం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దోపిడీ వర్గాల ప్రతినిధులైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పి.యాదయ్య ఇంటింటి ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని నాగన్‌పల్లి, పోల్కంపల్లి, నెర్రపల్లి, ముకునూరు, రాయపోల్ గ్రామాల్లో సాగింది. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోపిడీ వర్గాల ప్రతినిధులను ఓడించి పేద వర్గాల అభ్యర్థి పి.యాదయ్యను గెలిపించాలని కోరారు. ఇంతకాలం కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు పేదలను ఉద్ధరిస్తామని చేసిన వాగ్ధానాలు భూటకమన్నారు. దేశాన్ని మోడీ తెగనమ్మితే, రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేశారన్నారు. బంగారు తెలంగాణ, పేదలకు డబుల్ బెడ్రూం, భూమిలేని ప్రతి దళిత కుటుంబానికీ మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నీళ్లు, నిధులు, నియామకాలని పదేండ్లు అధికారంలో ఏం చేశారని ప్రశ్నించారు. పేదరికం పోయిందా? అని ప్రశ్నించారు. శ్రమ చేసే వారికి ఫలితాలు ఏమైనా వచ్చాయా.? అని నిలదీశారు. కూలి బతుకులు మారలేదన్నారు. రైతులకు ఏమైనా గిట్టుబాటు ధర వస్తుందా.?

మిగతా 2లో...

పని చేసిన వారికే పట్టం కట్టండి

- సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి
- 3 గంటల కరెంటు కావాలా.. 24 గంటల కరెంటు కావాలా..?
- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి
- మహేశ్వరంలో ప్రచారం

4లో...



ఎర్రజెండా ప్రజాపక్షం

- ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలి
- పగడాల యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య
- రంగాపూర్‌లో ఎన్నికల కార్యాలయం ప్రారంభం

4లో...

నర్కుడలో బీఆర్ఎస్ ప్రచారం

- ప్రకాష్‌గౌడ్‌కు లక్ష మెజారిటీ : నీరటి శేఖర్



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని నర్క్యాడ గ్రామంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్ ను గెలిపించాలని కోరుతూ గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారం. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన పార్టీ మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడకు వెళ్లిన ప్రజలు కారు గుర్తుకు ఓటు వేస్తామని చెప్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నాలుగోసారి లక్ష మెజార్టీ ఓట్లతో గెలవడం ఖాయమన్నా రు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల విశ్వనాథం, నీరటి అశోక్, నీరటి కృష్ణ, చెంగలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల ప్రజలకు సమూచిత స్థానం



- బీఆర్ఎస్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ

నవతెలంగాణ మియాపూర్

అన్ని మతాల ప్రజలకు తెలంగాణలో సమూచిత స్థానం కల్పిస్తున్నామని బీఆర్ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి గాంధీ అన్నారు. క్రిస్టియన్స్ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. శనివారం మియాపూర్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాస్టర్స్ గాంధీతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 500 మంది పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్టు తెలిపారు. క్రిస్టియన్స్ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఎక్కడ సమస్య ఉన్నా తమకు మద్దతుగా నిలుస్తున్నారని, అందుకే గాంధీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు పాస్టర్లు వెల్లడించారు.

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం

- బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం అని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు యాదగౌడ్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గాంధీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ధి చేశామని తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజుయాదవ్, జనరల్ సెక్రటరీ చింతకింది రవీందర్‌గౌడ్, నాయకులు భాను, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడ్డుకాలంలో 'కస్తూరి'

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తలపిస్తున్నప్పటికీ.. రాజేందర్ నియోజకవర్గంలో మాత్రం ఆ పార్టీ డీలా పడింది. పార్టీ క్యాడర్ బలంగా ఉన్నా అభ్యర్థి వెనకబడడంతో కాంగ్రెస్ గ్రాఫ్ రోజు రోజుకూ తగ్గుతోంది. గడ్డుకాలంలో కాంగ్రెస్ అండగా నిలిచిన లీడర్లు అభ్యర్థి వైఖరితతో పార్టీనీ వీడుతున్నారు. అధిష్టానం ఆనాలోచిత నిర్ణయంతో రాజేందర్‌నగర్‌లో కాంగ్రెస్ నామారూపాలు లేకుండా పోతోందని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే ఇటీవల ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్‌ను వీడి ఇతర పార్టీలో చేరారు. బండ్లగూడలో 5వ వార్డు కార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్‌రెడ్డి, నిఖిల సంగారెడ్డి, నార్సింగ్ కౌన్సిలర్ ఉషారాణిలు కాంగ్రెస్‌ను వీడారు. దాంతో ఇక్కడ పార్టీ పూర్తిగా డీలా పడింది.

అలకబూనిన సీనియర్లు..

రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ సీనియర్లు జ్ఞానేశ్వర్, ముంగి జైపాల్‌రెడ్డిలు ఈ ప్రాంతంలో బలమైన నాయకులు. వీరిద్దరు టికెట్ కోసం ఆశించారు. అధిష్టానం ఇద్దరిని పక్కనపెట్టి మున్సిపల్ చైర్మన్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. దాంతో సీనియర్లు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అయితే టికెట్ ఆశించిన వారు రాకపోతే అసంతృప్తి వ్యక్తం చేయడం సహజం.. టికెట్ వచ్చిన అభ్యర్థి వారిని మంచిక చేసుకోవడం సర్వసాధారనం. అభ్యర్థి చెబితే వినకపోతే.. రాష్ట్ర సీనియర్ నాయకులతో సర్ధిచెప్పించే పనిచేస్తున్నారు. కానీ రాజేందర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ మాత్రం తన రూటే సపరేట్ అంటూ ఒంటెద్దు పోకడలతో పోతున్నారు. ఆయన వైఖరితో క్యాడర్‌ను దూరం చేసుకుంటున్నారని పార్టీ నాయకులే ఆందోళన చెందుతున్నారు.

ఈ ప్రాంతంలో రెడ్డి సామాజిక వర్గం ఓటు బ్యాంక్‌ను క్యాచ్ చేసే ముంగి జైపాల్‌రెడ్డి రాజేందర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం చేయకుండా కొడంగల్ ప్రాంతంలో ప్రచారం చేస్తున్నాడు. అయితే ముంగికి కొడంగల్ బాధ్యతలు ఇవ్వడంతో ఆయన అక్కడికే పరిమితం అయ్యారు.

సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు దగ్గరి బంధువు అయినప్పటికీ నరేందర్‌తో కలిసి రావడం లేదు. దాంతో ఆ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అయోమయంలో పడ్డారు. దిక్కుతోచని పరిస్థితిలో కొంత మంది సీనియర్లు ఇతర పార్టీల వైపు మెగ్గు చూపుతున్నారు. ఇటు సీనియర్లు సహకరించకపోవడం.. అటు కింది స్థాయి నేతలు పార్టీని వీడడంతో అభ్యర్థి నరేందర్ ఒంటరి అయ్యాడు. తూతూమంత్రంగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. నియోజకవర్గంలో పార్టీ వెనుకబాటుకు అభ్యర్థి వ్యవహార శైలియే కారణంగా పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇలాగే కొనసాగిస్తే రాజేంద్రనగర్‌లో పార్టీకి గడ్డుకాలం తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయి.

దోపిడీ వర్గాల ప్రతినిధులను ఓడించండి

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. ఉన్న ఉపాధి హామీ కూలీని కుదిస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుందన్నారు.

దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. కేవలం ప్రచారం తప్ప ఆచరణలో అమలుకు నోచుకోడం లేదని అన్నారు. అలాంటి పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మళ్లీ గెలిపించాలని ముందుకు వస్తున్నాడన్నారు. కిషన్ రెడ్డిని గెలిపిస్తే పేదవారిని ఇంకా దోచుకోమని అవకాశం ఇచ్చిన వారవుతామమన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కేసీఆర్‌కు అధికారమిస్తే భూ స్వాములకు, ధనిక వర్గలకు, పెట్టుబడిదారులకు, దళారులకు అవకాశాలు వచ్చాయని, సామాన్య ప్రజనికి ఏ అవకాశాలు రాకుండా పోయాయని విమర్శించారు. రేషన్ షాపులో బియ్యం తప్ప ఎటువంటి నిత్యవసర సరుకులు ఇవ్వడం లేదన్నారు. కనీసం వేతనాలు అమలు కావడం లేదన్నారు. రైతులకు రైతుబంధు తప్ప గిట్టుబాటు ధర ఇవ్వడం లేదన్నారు. గిట్టుబాటు ధర కల్పిస్తే రైతులు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా బతికే అవకాశం ఉంటుందని చెప్పారు. కాబట్టి ఇలాంటి సమస్యలు కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. ఈ సమస్యలపై మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎప్పుడు పట్టించుకోలేదన్నారు. ఏనాడు ప్రజల తరపున పోరాడని కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ఒక్క అవకాశమంటూ వస్తున్నారన్నారు. కూలీల కోసం పోరాటం చేయలేదన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయలేదన్నారు. రైతుల కోసం ఉద్యమాలు చేసిండా అని ప్రశ్నించారు. రైతులు,



ఇండ్ల స్థలాల పేదల పక్షాన ఎన్ని కేసులయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ భూస్వాములకు, ధనిక వర్గాలకు, దోపిడీ వర్గాలకు, ఆధిపత్య వర్గాల కోసం పనిచేసే పార్టీలు అన్నారు. రాష్ట్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రామోజీ ఫిలిం సిటీలో గుడిసెలు వేస్తే అప్పటి ప్రభుత్వం 750 ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చిన స్థలం చూపించాలంటే ఈ పార్టీలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ పార్టీలన్నీ రామోడీ పక్షమేనన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలుగా గెలిచిన కొండిగారి రాములు, మస్కు నర్సింహ ప్రజల కోసం పని చేశారని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాలు, భూ పోరాటాలు, కూలీ పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం)కే ఉందని అన్నారు. అందుకే సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, జగదీష్, కవిత, మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, జిల్లా నాయకులు కురపాటి రమేష్, రుద్రకుమార్, దేవేందర్, మండల నాయకులు రామకృష్ణారెడ్డి, పంది జంగయ్య, బుగ్గరాములు, జగన్, నరసింహ, చెన్నకేశవరెడ్డి, కాకి రమేష్, యాదగిరి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి పరిశోధనలు శ్రీకారం చుట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయంలో జరిగిన నాలుగు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. చివరి రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లా డుతూ డాక్టర్ ఉదయ్ సింగ్‌గౌతమ్ పంటలను నష్టపరిచే చీడపీడలు, తెగుళ్లపై పరిశోధ నలకు నిధుల పెంపు, పబ్లిక్- ప్రైవేట్ సంస్థలు సంయుక్తంగా పరిశోధనలు చేయడం, రైతులు, రైతు సంఘాలు సంయుక్తంగా పరిశోధన చేయడం, పటిష్టమైన విస్తరణ కార్యక్రమాలను రూపొందించి రైతాంగానికి చేరువ చేయనున్నారు. శాస్త్రవేత్తలకు శిక్షణ కా ర్యక్రమాలు, సామర్థ్య పెంపు కార్యక్రమాలను రూపొందించాలన్నారు. ఉత్తమ పరిశోధనా పత్రాలను సమర్పించిన శాస్త్రవేత్తలకు పురస్కా రాలను అందజేశారు. ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసి యేషన్ ఫెలోషిప్‌లను 37 మంది శాస్త్రవేత్తల కు అందజేశారు. డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ కేఎ స్ వరప్రసాద్, డాక్టర్ షేక్ మీరా, డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ సింగ్, డాక్టర్ సి. నరేంద్రరెడ్డి, డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ ఎస్.జె.రెహమాన్ డాక్టర్ టి.రమేష్ బాబు పాల్గొన్నారు.

బీజేపీ మొవ్వా సత్యనారాయణ రాజీనామా

నవతెలంగాణ-చందానగర్

బీజేపీకి ఆ పార్టీ నాయకుడు మొవ్వా సత్యనారాయణ రాజీనామా చేశారు. ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ కి రాజీనామా చేస్తున్నట్టు మొవ్వా సత్యనారాయణ తెలిపారు. శనివారం మియాపూర్ అల్విన్‌కాలనీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. సార్వత్రిక ఎన్నికల టికెట్ల కేటాయింపులో బీజేపీ కమ్మసామాజిక వర్గానికి అన్యాయం చేసిందన్నారు. కనీసం తనకు టికెట్ కేటాహించక పోవడానికి గల కారణాలు కూడా చెప్పకపోవడంతో బాధాకరం అన్నారు. 18 లక్షలకు పైగా ఉన్న కమ్మ సామజిక వర్గానికి చోటు లేదని, బీజేపీ పార్టీలో ఎటువంటి పారదర్శకత లేదన్నారు. టికెట్ రాకపోయినప్పటికీ అధిష్టానం నుండి హామీ వస్తుందని వేచి చూశామని, కానీ ఎటువంటి హామీ లభించలేదన్నారు. కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు లేదన్నారు. తనతో పాటు, జిల్లా ఉపాధ్యక్షుడు, డివిజన్ అధ్యక్షులు అందరం రాజీనామా చేస్తున్నామని ప్రకటించారు. మాజీ ఎంపీ బాధ్యత మర్చిపోయి ప్రవర్తిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహిళ మోర్చా చందా గోపి, మట్ట సురేష్, టీఎస్ఎస్ఎఫ్ ప్రసాద్, లీలా ప్రసాద్, డీఎస్ఆర్ కే.ప్రసాద్, చిట్టారెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్


తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మన దేశంలో ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఎర్రబోడ వెంకటేశ్వర కాలనీ, చైతన్య విల్లాస్‌లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కి కంచుకోట అన్నారు. ఇక్కడ ఇతర పార్టీలకు స్థానం లేదన్నారు. కేవలం ఎన్నికల అప్పుడే కనిపించే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ నియోజకవర్గం రూపురేఖలే మారిపోయాయని అన్నారు.


సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను చూసి ప్రతిపక్షా నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయని అన్నారు. గతంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజల మనిషిని అందుకే పార్టీలతీతంగా వరుసగా ఆయనను మూడుసార్లు ప్రజలు గెలిపించారని, నాల్గోసారి లక్ష మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్‌పాల్, రాజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో త్రిముఖ పోరు

- 23 ఏండ్ల తర్వాత తలపడుతున్న సబితాఇంద్రారెడ్డి, కిచెన్నగారి లక్ష్మారెడ్డి
- రెండోసారి బరిలో బీసీ నినాదంతో అందెల శ్రీరాములు యాదవ్







నవతెలంగాణ-కందుకూరు

23 ఏండ్ల తర్వాత సబితా ఇంద్రారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారు. రెండవసారి బీసీ నినాదంతో అందెల శ్రీరాములు యాదవ్ బరిలో నిలిచారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక పథకాలతో ప్రజల వద్దకు వెళ్లి, తమకు ఓటు వేయ్యాలనీ అభ్యర్థిస్తున్నారు.

మహేశ్వరం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సబితా ఇంద్రారెడ్డి బరిలో నిలిచారు. 2009, 2018, లలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో పోటీ చేసిన తీగల కృష్ణారెడ్డికీ టికెట్ దక్కలేదు. పార్టీలో కొంత ఇబ్బంది పెట్టి, ఆ తరువాత సర్దుకున్నారు. పారిశ్రామిక వేత మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా తెరపైకి వచ్చారు. 2000 సంవత్సరంలో ఉప ఎన్నికలలో సబితా ఇంద్రారెడ్డి చేవెళ్లలో కాంగ్రెస్ తరపున కిచ్చెన్నగారు లక్ష్మారెడ్డి టీడీపీ తరపున పోటీ చేయగా, ఆ ఎన్నికలలో సబితా ఇంద్రారెడ్డి గెలిచారు. ఇక బీజేపీ అభ్యర్థిగా అందెల శ్రీరాములుయాదవ్ రెండవసారి పోటీ చేస్తున్నారు. సబితా ఇంద్రారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలు పార్టీలు మారినా 23 ఏండ్ల తర్వాత మరోసారి పత్యర్థులుగా నిలవడం మధ్యలో శ్రీరాములు యాదవ్ కూడా గట్టిగా ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో బీఎస్పీ తరపున కొత్త మనోహర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు.

అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయి.

మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాననీ, తన పనితీరుతోనే మళ్లీ గెలుస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితారెడ్డి ధీమాగా ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, పాలిటెక్నిక్, దీని కళాశాల, ఏర్పాటు, మహేశ్వరంలో 30 పడకల ఆస్పత్రి ఆధునీకరణ, చైతన్యపురిలో 400 పడకల ఆస్పత్రి నిర్మాణం, వివిధ పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగాల కల్పన, మీర్‌పేటలో చెరువుల సుందరీకరణ, కుల సంఘాలకు భవనాలు, దేవాలయాల పునర్నిర్మాణం, రోడ్ల అభివృద్ధి , కందుకూరు మండలానికి కో మెడికల్ కళాశాల మంజూరు, 450 పడకల ప్రభుత్వాస్పత్రి, మంజూరు, ఎయిర్‌పోర్టు శంషాబాద్ నుంచి తుక్కుగూడ నుంచి కందుకూరు దాసర్లపల్లి వరకు మెట్రో రైలు అమలు హామీనిచ్చారు.

సంక్షేమ పథకాల లబ్దిదారులు మైనార్టీలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని ఆమె గట్టిగా నమ్ముతున్నారు. కొన్నాళ్లపాటు తీవ్ర అసంతృప్తితో ఉన్న తీగల కృష్ణారెడ్డిని అధిష్టానం బుజ్జగించడంతో ఆయన సబితమ్మకు మద్దతుగా ప్రచారంలో నిలుస్తున్నారు. దీంతో సబితమ్మకు బలం చేకూరుతుందని విశ్వాసముంది.

2018 అసెంబ్లీ ఎన్నికలలో ఫలితాలు		
సబితాఇంద్రారెడ్డి	కాంగ్రెస్	95,481
తీగల కృష్ణారెడ్డి	బీఆర్ఎస్	86,254
అందెల శ్రీరాములు	బీజేపీ	39,445

ఓటు బ్యాంకుపై గురిపెట్టిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మొదట చిగురింత పారిజాత నరసింహారెడ్డికి టికెట్ ఖరారు చేశారు. ఆ తర్వాత అనూహ్యంగా తెరపైకి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఆయనకు టికెట్ కేటాయించి బీఫాం అందజేశారు. దీంతో తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేసిన చిగురింత పారిజాత నరసింహారెడ్డినీ కాంగ్రెస్ అధిష్టానం సముదాయించడంతో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వెంట ప్రచారంలో పాల్గొంటున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు బలంగా ఉందని కేఎల్ఆర్ నమ్ముతున్నారు. ఆ పార్టీ ఆరు గ్యారంటీ హామీలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తన ట్రస్టు ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు కూడా గెలిపిస్తాయని విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. అయితే ఆయన స్థానికుడు కాడనీ, ప్రత్యర్థులు ఆయనపై ప్రచారం చేస్తున్నారు. పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులను కలుపుకుని పోవడానికి చిట్కాలు ఉపయోగిస్తున్నారు. చమత్కారం మాటలతో ప్రజలలో జోష్ నింపుతున్నారు.

బీసీ నినాదం, సానుభూతి, యువ ఓటర్లపై ఎన్నో ఆశలు.

నియోజకవర్గంలో ఓటర్ల జాబితా	
పురుషులు	2,81,203
మహిళలు	2,65,307
యువ ఓటర్లు	2,16,685
మైనార్టీలు సుమారు	86,000
మొత్తం ఓటర్లు	5,46,577

2018 అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ పోటీ చేసి ఓటమిపాలైన బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌పై ప్రజలలో కొంత సానుభూతి ఉంది. నియోజకవర్గంలో రెండు లక్షల పైగా యువ ఓటర్లు ఉన్నారు. వారిని ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి తమకు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. తాను బీసీ కులానికి చెందిన వాడినని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగానని స్థానికుడిని తనను ఆదరించి గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు స్థానికేతరులని గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని ఒక ఆయుధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా పలుకుబడి తమకు కలిసి వస్తుందని అనుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉందని అంటున్నారు. తమకు క్యాడర్ బలంగా ఉందని, గ్రామీణ స్థాయిలో బీసీ నినాదం ఎత్తుకొని ప్రచారంలో జోరు చూపిస్తున్నారు.

ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గోరేంకల నర్సింహ
- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర శ్రీనివాస్ నాయక్





నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం)ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొరెంకల నర్సింహ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని లోయపల్లి, ఆరుట్ల, తాళ్ళపల్లిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను కోరారు. ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆరుట్ల గ్రామ కమిటీ కార్యదర్శి పుల్లగళ్ళ గోపాల్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గ రాములు, మండల కమిటీ సభ్యులు నూకం రవి, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య,బ కొండిగారి శంకరయ్య, నాయకులు ముక్క వెంకటేష్, ఉరుపక్క యాదయ్య, కాస మల్లేష్, ఉరిపక్క లింగం, గజ్జల రాజు, నక్క మల్లేష్, అలువాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో యువకులకు స్థానం లేదు

- బయటోడు బయటోడే అవుతాడు
- రోహిత్ రెడ్డే సరైనోడు
- దామరచేడ్ వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు రమేష్



నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్‌లో యువకులకు స్థానం లేదని బషీరాబాద్ మండలం దామరచేడ్ వివేకానంద యువ జన సంఘం అధ్యక్షుడు రమేష్ అన్నాడు. శనివారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరులో ఎంతో మంది లీడర్లను చూశామని తాండూరుపై ఇంత ప్రేమ, ఒక విజన్ ఉన్న నాయకుడిని కేవలం రోహితన్న మాత్రమే అన్నారు. రోహిత్ అన్న స్థానికుడని ఇంటోడికి ఉన్న ప్రేమ బయటోడికి ఉండదన్నారు. రోహితన్నను మరోసారి భారీ మెజారిటీ తో గెలిపించాలని యువకులను కోరారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



నవతెలంగాణ-షాబాద్

బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బొబ్బిలిగామ, కొమరబండ, గొల్లూర్ గూడ, గూడ, ముద్దెంగూడ, చర్లగూడ, ఆస్పల్లిగూడ, యెల్గొండ గూడ, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలకు మోసపోకుండా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే ప్రజల జీవితాల్లో అంధ కారమే మిగులుతోందన్నారు. సీఎం కేసీఆర్ మూడసారి ముఖ్యమంత్రిగా హాట్రిక్ విజయాన్ని సాధిస్తారని అన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు అందాలన్నా మళ్లీ కారు గుర్తుకు ఓటేసి అధికారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేశమోళ్ల అంజనేయులు, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధానకార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, రైతు సమన్వయ సమితి మం డల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్నాయక్, ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, సర్పంచులు అర్చనసుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్, నర్సింహ్మారెడ్డి, కవిత, జయమ్మ సుదర్శన్, పుష్పమ్మ జంగయ్య, కృష్ణగౌడ్, లింగం, శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు నర్సింహులు, రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, దేవెందర్‌రెడ్డి, దర్శన్, నాయకులు రాజేందర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, యాదయ్య, పాండు, చంద్రశేఖర్ గుప్తా, ప్రతాపరెడ్డి, శివకుమార్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్వారీ గుంతలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-షాబాద్

క్వారీ గుంతలో యువకుడు పడి మృతి చెందాడు.ఈ ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన సొన్నాయిల రాజుకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. సొన్నాయిల ఆకాష్ (15) రాజుకు చిన్న కుమారుడు ఆకాష్ షాబాద్‌లో నవజీవన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. గత బుధవారం నవజీవన్ పాఠశాలలో పెరెంట్స్ మీటింగ్ ఉందని ఇంట్లో చెప్పి పాఠశాలకు వెళ్లలేదు. ఆ తరువాత తన ఇన్‌స్టాగ్రాం ఖాతాలో నాది ఇది చివరి రోజు అని పోస్టు చేశాడు. అప్పటి నుంచి ఆకాష్ ఆచూకి కోసం బంధువులు, స్నేహితులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. గ్రామ సమీపంలోనే పెద్ద కార్వి గుంత వద్ద ఆకాష్ చెప్పులు, తను వెళ్లిన స్కూటీ కనపడ్డాయి. అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందంతో క్వారీ గుంతలో రెండు రోజులు వెతికినా ఆకాష్ ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం క్వారీ గుంతలోనే ఆకాష్ మృతదేహంపైకి కనపడింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.





పని చేసిన వారికే పట్టం కట్టండి

- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి





నవతెలంగాణ-మహేశ్వరం

పని చేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల పరిధిలోని ఆకాస్పల్లి, గట్టుపల్లి, రామచంద్ర గూడ, పెండ్యాల, కల్వకోల్, దుబ్బచెర్ల, సుభాన్పూర్, అయ్యవారి పల్లి, దిలావర్గూడ, గాంధీనగర్ తండా, కోళ్లపడకల్, పోరండ్ల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ తో పాటు ఆమె ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మంత్రికి నృత్యాలతో ఆటాపాటలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజక వర్గానికి ఇష్టం లేక వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని బీఆర్ఎస్ నాయకులు ఓడించాలని అన్నారు. మహేశ్వరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు, రియల్ సేవకురాలికి జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో ప్రజలే న్యాయనిర్ణేతలని ఆమె తెలిపారు. ఎల్లప్పుడు ప్రజాసేవ చేస్తున్న నియోజకవర్గం ఆడబిడ్డగా తనను దీవించి మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు.కాంగ్రెస్, బీజేపీ నాయకులు పంచె డబ్బు సంచులకు ఇక్కడి ప్రజలు మోసపోరని అన్నారు. కరోనాలో కానరాని నాయకులు నియోజకవర్గంలో పొద్దున్నే ఇండ్ల ముందు కనుపడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసైన్డ్ భూమి ఉన్నవారికి పట్టాలను ఇవ్వనున్నట్టు తెలిపారు. ఒక ఆడబిడ్డగా యుద్ధంలో నిలబడ్డాననీ, తనను గెలిపించే బాధ్యతను మీరు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్, పీఏసీఎస్ చైర్మన్ మంచి పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మల్లేశ్‌యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు అంగోతు రాజునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు గాదె తామస్‌రెడ్డి ఎస్సీ, బీసీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు బుసగల్ల జంగయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రజెండా ప్రజాపక్షం

- ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, పగడాల యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య
- రంగాపూర్‌లో ఎన్నికల కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-మంచాల

ఎర్రజెండా ప్రజాపక్షం అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని రంగా పూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం కోసం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య కలిసి ప్రచార కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకుడు కా.కృష్ణమూర్తి నాయకత్వంలో పనిచేసిన కా,పాషా,నరహరిల ఆశయాల స్ఫూర్తితో ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండాతో అనేక పోరాటాలకు, ఉద్యమాలకు పురుడు పోసిన వ్యక్తి, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తు న్న సీపీఐ(ఎం)ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య అని అన్నారు. ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఓటర్లు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు, డబ్బికార్ మమత అజయ్ బాస్, ఉప సర్పంచ్ కుకుడాల జంగారెడ్డి, సీపీఐ(ఎం) గ్రామ కమిటీ కన్వీనర్ డబ్బికార్ అజయ్‌బాస్, శాఖ కార్యదర్శిలు నేనవత్ బాలకృష్ణ, ఓరుగంటి సికిందర్, మాజీ సర్పంచ్ సత్యవతి పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా నాయకులు సీపీఐ(ఎం)లో చేరిక

- చింతపట్లలో పార్టీలోకి ఆహ్వానించిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు





నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని చింతపట్ల గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా నాయకులు కాయితీ యాదగిరిరెడ్డి, ఇటికల యాదగిరిరెడ్డి శనివారం సీపీఐ(ఎం) పార్టీలో చేరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బి. భూపాల్, సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాద య్య కలిసి, వారిని పార్టీలోకి ఆహ్వా నించారు. సీపీఐ(ఎం) చేస్తున్న ప్రజా ఉద్య మాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చింతపట్ల గ్రామంలో డ్రయినేజీ సమస్య వెంటాడుతుందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజలంతా ఆలోచించి ప్రజల తరపున పోరాడే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య కు అత్యధిక ఓట్లేసి, మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, సత్యం, నాయకులు నర్సిరెడ్డి, చల్ల నరసింహ, రమేష్, శేఖర్, చరణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగులకు మేలు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీం భరత్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీం భరత్ అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి మండల పరిధిలోని శరిగూడ, కొండకల్‌తండా, మోకిలా, కొండకల్, పిల్లి గుండ్ల, గోపులారం మొకిలా తండాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామిన భీం భరత్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఉదయమోహన్ రెడ్డి, మండలాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, శ్రీశైలం బచ్చగొల్ల, రామ్చందర్, ఎర్రోళ్ల సంజీవ్ కుమార్, ధర్మన్నగారి రామకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చాకలి మల్లీ, మోకిలా సర్పంచ్ మోహన్ రెడ్డి, కొండకల్ సర్పంచ్ కాశీనాథ్, మోకిలా తండా దేవులనాయక్, పత్తేపురం డీలర్ యాదయ్య, కౌన్సిలర్ రాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
వికారాబాద్
ఆదివారం | నవంబర్ 19 2023 | www.navatelangana.com

ఇంటింటికి ఓటర్ స్లిప్పులు పంపిణీ



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో శని వారం ఇంటింటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి లక్ష్మీ కాంత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటించిన అంశాలను అమలు చేయాలి

- పాలకవర్గాలకు సీపీఐ(ఎం) డిమాండ్
- మతోన్మాద, మనువాద, కుల రాజకీయాలకు దూరంగా ఉండండి

నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని పాలకవర్గాలకు సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. వికారాబాద్ సీపీఐ(ఎం) జిల్లా ఆఫీసులో సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆర్ మహిపాల్ అధ్యక్ష తన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర నా యకులు వెంకట్‌రాములు మాట్లాడుతూ.. పాలకవ

ర్గాలు ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేశారని వాటి లో అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. లేని ఎడల ప్రజా పోరాటాలు తప్పవన్నారు. ఏండ్లు గా తెలంగాణలో వికారాబాద్ జిల్లాలో ప్రజా పోరా టాలు చేస్తూ నిరుత్సాహంగా ఉన్న కార్మిక ఉద్యోగుల కు కార్మిక చట్టాలు అమలయ్యే విధంగా పాలకవర్గాలు చూడాలన్నారు. ఎన్నికల అనంతరం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిచో ప్రజాపో రాటాలు కార్మిక, కర్షక వ్యతిరేక పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా సమావేశం డిమాండ్ చేసింది. అనేక రోజులుగా కార్మిక వర్గం సమ్మెలో ఉం టే నేటికి సమస్యలు పరిష్కరించడంలో ఈ పాలక పార్టీలు విఫలం చెందాయన్నారు. కార్మిక, సామాజిక, వర్గ పోరాటాలలో కమ్యూనిస్టులను ఆదరించండి మతోన్మాద శక్తులను ఓడించండి అని అన్నారు. పో రాటంలో ఎర్రజెండా కమ్యూనిస్టులు ముందు భాగా న ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవెంకటయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, చంద్రయ్య, బుగ్గప్ప, వెంకట రాములు, మంగమ్మ, సత్యనారాయణ సుదర్శన్, వివిధ మం డల నాయకులు అనసూయ, నిర్మల, మల్లప్ప, శ్రీనివాస్, అక్బర్ ప్రజా సంఘాల నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి మాజీ పీఏసీఎస్ డైరెక్టర్



నవతెలంగాణ-ధారూరు

మండల మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మండ ల రైతుబంధు అధ్యక్షులు వెంకటయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సమక్షంలో సీనియర్ నాయకులు మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ క్రిష్టఫర్ బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ మెతుకు ఆనంద్ గెలిచే విధంగా వాటికి కట్టుబడి పని చేస్తానని ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రయ్య, ఉపసర్పంచ్ ఊలేందర్, సీనియర్ నాయకులు చంద్రయ్య, పోచయ్య ప్రవీణ్ కుమార్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఫంక్షన్‌హాల్ ప్రారంభోత్సవానికి 'పైలెట్'కు ఆహ్వానం



- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన వినాయక ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని కోరుతూ...ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కి తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 24న నూతనంగా నిర్మించిన వినాయక ఫం క్షన్ హాల్ ప్రారంభోత్సవం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి





- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం
- జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

ప్రజలందరూ అభివృద్ధిని చూసి ఓటు వేయా లని పిలిస్తే పలికే నాయకుడు మహేష్ రెడ్డిని మరో సారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం కుల్క చర్ల మండలం కుల్కచర్ల చాపలగూడెం, బండమీది తండా, ఇప్పాయిపల్లి, రాంపూర్, కుస్మ సముద్రం, అనంతసాగర్ తదితర గ్రామాలలో ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియో జకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్న మహేష్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మరాదన్నారు. మహేష్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షే మ పథకాలు అందుతున్నాయని మరో మారు బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరింత అభివృ ద్ధి జరుగుతుందన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పలువురు ఆయన సమక్షం లో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుంగి హరికృష్ణ, జడ్పీటీసీ రాందాస్ నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు కేబీ రాజు, రాజ ప్ప, సునంద, లక్ష్మయ్య, నర్సింలు ఆనంద్, ప్రసన్న, ప్రవీణ్, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు వాటర్ ట్యాంకు అందజేత



- రాష్ట్ర యూత్ కార్యదర్శి రొంపల్లి సంతోష్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ వాసవి క్లబ్ అధ్వర్యంలో వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర యూత్ కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్ అధ్వర్యంలో శనివారం తాం డూర్‌లోని తెలంగాణ రాష్ట్ర మహిళ రెసిడెన్షి యల్ పాఠశాల, జూనియర్ కాలే జీ వారికి పిల్లల సౌకర్యం కోసం వాటర్ ట్యాంక్‌ను అందజేశారు. సెకండ్ ఇయ ర్ చదువుతున్న రుక్మిణి అనే విద్యార్థినికి అంతర్జాతీయ స్థాయిలో ఖోఖోలో గోల్డ్ మెడ ల్ సాధించినందుకు వైశ్య ఫెడరేషన్ తరఫున సన్మానించారు. కార్యక్ర మంలో వాటర్ ట్యాంక్ దాతలు: కేశిగారి ప్రవీణ్ (తాండూర్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు)రెడ్డి శెట్టి సతీష్ (వాసవి క్లబ్ అధ్య క్షులు), క్లబ్ సభ్యులు గుమ్మడాల గౌరీశంకర్, అగీరు మహేష్ కుమార్, మంకల్ రాఘవేందర్, బీచవీరు, దాదా పురంజగ్గు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం శని వారం బీఆర్ఎస్ మహిళ నాయకురాలు, తది తరులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు

- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ఎంపీ రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-కోట్‌పల్లి

అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలుగా వస్తు న్నారని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంజిత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోత్కుపల్లి, రాం పూర్, ఎన్నారం, నాసన్ పల్లి, తదితర గ్రామాలలో వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఎంపీ వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తిస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం కృషి ప్రతి ఒక్కరూ చేయాలన్నా రు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుందర అనిల్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి వైస్ ఎంపీపీ ఉమాదేవినర్సింలు, ఎం పీటీసీ బందయ్య, బీఆర్ఎస్ యువజన విభాగం మం డలాధ్యక్షుడు కొండల్ రెడ్డి, నాయకులు గౌరి శంకర్, అశ్విన్ రెడ్డి, నాగిరెడ్డి, సర్పంచులు నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

సామాజిక వర్గాల అభివృద్ధికి కృషి



- గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు

నవతెలంగాణ-పెద్దేముల్

తాండూర్ నియోజకవర్గంలో సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కృషి చేశారని మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై. నర్సింలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని బండపల్లి గ్రా మంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు రోహిత్ రెడ్డిని ఆదరిస్తే గ్రామాల రూపురేఖలు మారుస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

సాధ్యం కానిదే కాంగ్రెస్ మేనిఫెస్టో



- పేదల బతుకుల్లో వెలుగులు నింపిన పార్టీ బీఆర్ఎస్
- ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా

నవతెలంగాణ-యాలాల

తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో సాధ్యం కానిదని, జనాలను మరోసారి మభ్యపెట్టిందుకే ప్రయత్నిస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షులు టీ.బాలేశ్వర్ గుప్తా వ్యాఖ్యానించారు. శనివారం మండలంలోని బెన్నూర్ గ్రామంలో సర్పంచ్ పటేల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మప్ప, తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్‌తో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..పేదల బతుకుల్లో వెలుగులు నింపిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తొమ్మిదేళ్ల పాలనలో తాండూరు ముద్దుబిడ్డ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చొరవ తీసుకొని రూ. 1680 కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉంచారని తెలిపారు. యాలాల మండలం నుంచి రోహిత్ రెడ్డి విజయం కోసం 10 వేల ఓట్ల మెజారిటీ తగ్గకుండా కార్యకర్తలు, నాయకులు, అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావద్దని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత ప్రకటించిన మేనిఫెస్టో అట్టడుగు వర్గాలకు తప్పకుండా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాయకులు శరణు భూపాల్, హర్షవర్ధన్ రెడ్డి, లాలప్ప ముదిరాజ్, వెంకట్ రాం రెడ్డి, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం



- మైనార్టీ సంఘం మండల అధ్యక్షులు షేక్.హసన్ పటేల్

నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు నియోజకవర్గం ముస్లిం సోదరులకు తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హసేన్ పటేల్, శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో తెలంగాణ డిప్యూటీ సీఎం మొహమ్మద్ అలీ హాజరువుతారని తెలిపారు. కార్యక్రమాన్ని తాండూర్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ పెద్దసంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని. తాండూరు మండలం కో అప్షన్ మెంబర్ శంషోద్దీన్, యాలాల్ మండలం కో అప్షన్ మెంబర్ అక్బర్ బాబా, సీనియర్ నాయకులు షబ్బీర్ ఆహేమాద్, అమీర్ పటేల్, పీర్ అహేమాద్, మొయిన్ పటేల్ తెలిపారు.

పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించే బాధ్యత నాదే





- బహదూర్ గూడ ప్రచారంలో టీ. ప్రకాష్ గౌడ్
- జరిగిన అభివృద్ధి చూసి ఓటేయండి
- పోలీస్ బందోబస్తు మధ్య ప్రచారం
- అడుగడుగునా మహిళల స్వాగతం
- కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో చేసిందేమీ లేదని ఎద్దేవా

నవతెలంగాణ-శంషాబాద్

'మీ బాధ నేను అర్థం చేసుకున్న అందుకే పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలన్న ప్రయత్నం చేస్తున్నా ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పెద్ద గోల్కొండ, బహుదూర్‌గూడ, రషీద్‌గూడ, హమీదుల్లానగర్, శంకరాపురం, చిన్న గోల్కొండ గ్రామాల్లో ఆయన రోడ్‌షోలతో ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్‌కు ప్రజలు ఎన్నికల ప్రచారంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని స్వాగతం పలికారు. బహదూర్‌గూడ గ్రామంలో ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందని పోలీసులను మొహరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కే. చంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బహదూర్‌గూడలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమావ్యక్తం చేశారు. బహుదూర్ గూడలో 70 ఎకరాల భూమికి పట్టాదారు పాసుపుస్త కాలు రావాల్సి ఉందన్నారు. ఈ విషయంలోనే గ్రామస్తులు తనపై ఆగ్రహంగా ఉన్న మాట నిజమన్నారు. అయితే పట్టా సర్టిఫికెట్లు ఇప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ భూమి పాసు బుక్కులకు ఇప్పించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. బహదూర్‌గూడ ఘన్సీ మియాగూడ, కొత్వాల్ గూడ గ్రామాలో భూసమస్య ఉందన్నారు. తను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల సమస్య ప్రభుత్వానికి చేరిందని ప్రస్తుతం సిసిఎల్‌ఏలో సమస్య పెండింగ్‌లో ఉందని తెలిపారు. బహదూర్ గూడ, ఘన్సీమియాగూడ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకుని చొరవ తీసుకుని ఇప్పిస్తానని ప్రతిపక్షాల మాయమాటలు నమ్మిమోసపోవద్దన్నారు

2014 తర్వాత జరిగిన అభివృద్ధిని చూడండి

స్వరాష్ట్రం ఏర్పాటు కన్నా ముందు ఆ తర్వాత జరిగిన అభివద్ధిని ప్రజలు పరిశీలించి ఎవరికి ఓటు వేయాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. మండలాభివృద్ధికి వందల కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేశామన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని సీఎం కేసీఆర్ లక్ష్యం అని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీని వాస్, జడ్పీటీసీ నీరటి తన్వి రాజు, వైస్ ఎంపీపీ నీలం మోహన్, సర్పంచులు వి. సతీష్ కుమార్ యాదవ్, కమ్మదనం సుజాత వెంకటేష్ మంచాల రాణి రవి, గుర్రం పద్మావతి అనంత రెడ్డి, ఎం. మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్, ఎంపీటీసీ జి. యాదగిరి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, యూత్ మండలాధ్యక్షులు ఎన్. రాజశేఖర్‌గౌడ్, మంచర్ల సుధాకర్, పొగాకు రాంగోపాల్, నీరటి శేఖర్, సందనవెల్లి శ్రీనివాస్, గుడాల కృష్ణ, కే. రవీందర్, జగన్మోహన్ రెడ్డి, జుర్కి రమేష్, పొగాకు రాజ్ కుమార్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతా నా ఇష్టం.. వైద్యం చేసే వరకే నా పని ?

- ఆస్పత్రిలో సమస్యలను నేను పట్టించుకోను
- కలెక్టర్ కాకపోతే ఎవరికైనా ఫిర్యాదు చేసుకోండి
- బాధితులపై దురుసుగా ప్రవర్తించిన మండల వైద్యాధికారి శ్రీ విద్య



నవతెలంగాణ-దోమ

దోమ ప్రభుత్వాస్పత్రి సమస్యలపై అడగడానికి వెళ్లిన తల్లిదండ్రులపై డాక్టర్ శ్రీవిద్య చిందులు లేసింది. అయినపూర్ గ్రామానికి చెందిన గార్లపల్లి నరసింహులు కూతురు హరిత శుక్రవారం ప్రసవించిగా రాత్రి వేళలో విద్యుత్ సరఫరా లేక ఫోన్లో, టార్చర్ లైట్‌లోనే నిద్రించిన విషయం తెలిసింది. ఈ విషయంపై హరిత తల్లిదండ్రులు శనివారం డాక్టర్‌ను సంప్రదించగా 'నా పని వైద్యం చేసే వరకే.. సమస్యలపై నన్ను అడగవలసిన మీకు అవసరం లేదు' అని పొంతనలేని సమాధానం ఇస్తూ వారిపై విరుచుకు పడ్డారు. విషయంపై ఐనాపూర్ గ్రామానికి చెందిన ప్రసవించిన హరిత తండ్రి నరసింహులుతో పాటు గార్లపల్లి మల్లన్న, జాఫర్‌లు అడగగా వారిపై చిందులేశారు. విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామంటే..'మీ ఇష్టం వచ్చినచోట ఫిర్యాదు చేసుకోపోండి' అని సమాధానం ఇచ్చారని వారు వాపోయారు. ప్రభుత్వ ఆస్పత్రి పనితీరు ఈ విధంగా ఉంటే పేద ప్రజలకు ఎక్కడి నుంచి వైద్యం అందుతుందన్నారు. కనీస అవసరాలు లేని ఆస్పత్రి ఉండి ఏం లాభమని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి దోమ ప్రభుత్వ ఆస్పత్రి పని తీరుపై స్పందించి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

బషీరాబాద్‌లో జోరుగా 'పైలెట్ ' ప్రచారం



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గం ప్రజలు పరాయి వ్యక్తులను నమ్మి మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలంలోని బషీరాబాద్ మండలం కోతలాపూర్, దామరచేడ్, నంద్యానాయక్ తండా, జమ్లానాయక్ తండాలో వివిధ గ్రామాల్లోఎమ్మెల్యే బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, నాయకులు బాష్కర్, నవల్గా శంకర్ రెడ్డి, సికిందర్ ఖాన్, గాంగ్వార్, రంగారెడ్డి అశోక్ గౌతం, ఎంపీటీసీ శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మధుసూ ధన్‌రెడ్డి, పాండురంగా రెడ్డి, భన్సిలాల్, వెంకట్ రెడ్డి, హరిసుధన్ రెడ్డి, శంకర్ నాయక్, సర్పంచులు నర్సిరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ది అభయహస్తం కాదు భస్మాసురహస్తం'

నవతెలంగాణ-యాలాల

కాంగ్రెస్‌ది అభయస్తం కాదు భస్మాసుర హస్తమని, బీఆర్ఎస్ పేదల పార్టీ అని వికారాబాద్ జడ్పీటీసీ సభ్యులు, ప్రమోదిని దేవి అన్నారు. శనివారం మండలంలోని జుంటిపల్లి, తిమ్మాయిపల్లి, దౌలాపూర్, గిరిజాపూర్, అగ్గనూర్, గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోడల్ నమ్మి మోసపోవద్దని సూచించారు. యాలాల మండలం బీఆర్ఎస్‌కు కంచుకోట అన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సర్పంచులు వెంకట్ రెడ్డి, లక్ష్మి, భీమప్ప, సొసైటీ వైస్ చైర్మన్ వడ్డె రాములు, నాయకులు సిద్ధారెడ్డి, మహేష్‌రెడ్డి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



మరోసారి మెతుకు ఆనంద్‌ను ఆశీర్వదించండి



- డాక్టర్ మెతుకు సబిత ఆనంద్

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు తమ ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి మెతుకు సబిత ఆనంద్ అన్నారు. శనివారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను ఆశీర్వదించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటేనే సంక్షేమం

- ఇముల్ నర్వాలో ఎన్నికల ప్రచారం
- షాద్‌నగర్ అభ్యర్థి అంజయ్య యాదవ్



నవతెలంగాణ-కొత్తూరు

బీఆర్ఎస్ అంటేనే సంక్షేమం సంక్షేమం అంటేనే బీఆర్ఎస్ పార్టీ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని ఇముల్ నర్వ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు భారీ గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దళితవాడలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులలో పర్యటించి నేరుగా ఓటర్లను కలిసి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు పరిపాలించినా రాష్ట్రానికి చేసిందేమి లేదని అన్నారు. ఆంధ్ర పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తన ప్రాణాలు లెక్క చేయకుండా తెలంగాణ ఉద్యమాన్ని నడిపారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బంగారు తెలంగాణ సాధన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం షాద్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు. అభివృద్ధికి చిహ్నమైన కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీలో భాగస్వాములు కావాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అజయ్ నాయక్, జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, వైస్ ఎంపీపీ శోభ లింగం నాయక్, నాయకులు పెంట నోళ్ల యాదగిరి గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ శ్రీరాములు యాదవ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రషీద్, సీనియర్ నాయకులు నాగర్ కుంట నవీన్ రెడ్డి, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, బాతుక దేవేందర్ యాదవ్, వడ్డే బాలయ్య, సర్పంచులు బి సత్తయ్య, కాట్న రాజు, సంతోష్ నాయక్, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కడల శ్రీశైలం, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, బీఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, నేనావత్ గోపాల్ నాయాక్.

మృతుల కుటుంబాలకు జడ్పీటీసీ ఆర్థికసాయం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన అన్నెపు పార్వతమ్మ, దొడ్లపాటి బాలమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ శనివారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకట్‌రెడ్డి, జోగు వీరయ్య ముత్యాలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్



నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ముచ్చటగా నాలుగో సారి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను నాల్గొవసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నార్సింగి బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకాష్‌గౌడ్ తమ గ్రామంలో రోడ్డు షోలో పాల్గొన్నారు. వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి గ్రామాల కార్యకర్తలతో కలిసి భారీగా రోడ్డు షోను నిర్వహించి ఓటర్లను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించారు. రాజేంద్రనగర్ గడ్డపై ఎమ్మెల్యేగా తిరిగి చూస్తామన్నారు. జనంలో అదరణ లేని కాంగ్రెస్, బీజేపీ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తామన్నారు. వట్టినాగులపల్లి గ్రామం అభివృద్ధి ప్రకాష్‌గౌడ్‌తోనే సాధ్యమన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మరోసారి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు



కసిరెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



- సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమనగల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజక వర్గంలోని ఆయా మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, అప్పం శ్రీనివాస్, అభినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం
- ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తూరు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అధికారులు ప్రజల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఐసిడిఎస్, వ్యవసాయ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల హడావిడి నేపథ్యంలో అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు నామాత్రంగానే హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో శరత్ చంద్రబాబు, వ్యవసాయ అధికారి గోపాల్, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, ఎర్రవల్లి ప్రసన్న నాగరాజు చారి, డాకియా, దేశాల అంజమ్మ, సర్పంచ్ మామిడి వసుంధరమ్మ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పడకల్ గ్రామంలో చెవిటి రాములమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం బీఆర్ఎస్ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ మిషన్ భగిరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబసభ్యులకు రూ. 3 వేలు అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకటరెడ్డి రూ. 2 వేలు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి రూ.3వేలు, మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జల్లెల శ్రీశైలం యాదవ్ రూ.2వేలు అందజేశారు. కార్యక్రమంలో లట్టుపల్లి శ్రీనివాస్ రెడ్డి, వడ్డె దాస్, వెంకటయ్య, లింగరావుపల్లి యాదయ్య, చోటి రామచంద్రయ్య, పెంటయ్య, శ్రీశైలం, అత్యం, పాండు, చోటి రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పులిసింగ్ తాండ, లింబతండలో గ్రామంలో మెగావత్ రమేష్ గత కొన్ని రోజులు క్రితం మృతిచెందాడు. చంద్రధన గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పరామర్శించి బాధిత కుటుంబానికి రూ. 3 వేలు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.



సుపరిపాలన కోసం కారు గుర్తుకు ఓటేయ్యండి



- కౌన్సిలర్ వై. కుమార్

నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్రంలో సుపరిపాలన కోసం కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని శంషాబాద్ ఆరవ వార్డు కౌన్సిలర్ వై.కుమార్ అన్నారు. శనివారం ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికీ చేరాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం గత పదేండ్ల కాలంలోనే ఘననీయమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ అందరి మనిషిగా ప్రజల గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మరోసారి ఎమ్మెల్యేగా గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన గెలిస్తే శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎర్ర భావుటను గెలిపిద్దాం







- ఎరుపెక్కిన పోల్కంపల్లి
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థికి జన నీరాజనం
- కిటకిటలాడిన పోల్కంపల్లి పురవీధులు
- ప్రచార హోరులో తడిసి ముద్దయిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని కోరుతూ సాగిన భారీ ర్యాలీతో పోల్కంపల్లి ఎరుపెక్కింది. తండోపతండాలుగా తరలివచ్చిన జన సందోహంతో కిటికీటలాడింది. ఎర్రజెండా నినాదాలు, సత్తీకొడవలి నక్షత్రం గుర్తుకే మన ఓటు అనే నినాదాలతో పోల్కంపల్లి వీధులు మారుమోగాయి. ప్రచార హోరంతో సీపీఐ(ఎం) శ్రేణులు తడిసి ముద్దయ్యారు. ఈ ప్రాంతంలో పేదల పక్షాన కమ్యూనిస్టుల పోరాటాలు ప్రముఖ పాత్ర పోషించాయని నినదించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో సీపీఐ(ఎం)ను గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇంటింటికి అభ్యర్థితో తిరుగుతూ ప్రజలను మమేకం చేశారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలను గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దివాళాకోరు విధానాలను నిరసించారు. కమ్యూనిస్టుల వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపు నిచ్చారు. దోపిడీ, పెట్టుబడిదారుల చేతుల్లో నియోజకవర్గాన్ని మరోసారి పెట్టొద్దని కోరారు. కళాకారుల ఆటపాటలతో పోల్కంపల్లి దద్దరిల్లింది. రెట్టించిన ఉత్సాహంతో సీపీఐ(ఎం) ప్రచారాన్ని సాగించారు. నాగన్‌పల్లి, పోల్కంపల్లి, నెర్రపల్లి, జాజోనివావి, దండుమైలారం, ముక్కునూరు, రాయపోలు గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, కవిత, జగదీష్, మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య నాయకత్వం వహించారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. కమ్యూనిస్టు పోరాటాలు, ప్రభుత్వ దివాళాకోరు విధానాలను వివరిస్తూ కళాకారులు ఆలపించిన పాటలు ప్రజలను ఆలోచింపజేశారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం ఉత్సాహపూరితంలో సాగుతోంది. ఇంటింటికి వెళుతూ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఎందుకు ఓటు వేయాలో, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లు వేయకూడదో వివరించారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య తన ఇంటింటి ప్రచారంలో భాగంగా పోల్కంపల్లిలో రజక వృత్తి చేస్తున్న మహిళా వద్దకు వెళ్లి బట్టలు ఇస్త్రీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కురపాటి రమేష్, రుద్రకుమార్, దేవేందర్, మండల నాయకులు రామకృష్ణారెడ్డి, పంది జంగయ్య, బుగ్గరాములు, జగన్, నరసింహ, చెన్నకేశవరెడ్డి, కాకి రమేష్, యాదగిరి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్



బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించారు. శుక్రవారం బండ్లగూడ, మణి కొండ, నార్సింగి మున్సి పాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే రాజేంద్రనగర్ అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గంలో తిరుగుతున్న ఇతర పార్టీల నాయకుల మాటలు నమొద్దన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలు ఆచరణకు సాధ్యం కావన్నారు. హైదర్షాకోట్‌ల్లో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మణికొండలో బీఆర్ఎస్ నాయకులు ఎరుపుల కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలను నమ్మకండి



- 6గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్
- కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం
- కర్ణాటక కాంగ్రెస్ ప్రతినిధి, ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

ఎన్నికల సందర్భంగా అధికార వ్యామోహం కోసం బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీలను ప్రజలు ఎవరు నమ్మవద్దని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కేశంపేట మండలంలో మండల అధ్యక్షులు గూడ వీరేశం ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీర్లపల్లి శంకర్‌తో పాటు కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి, ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు నీళు ,, నిధులు, నియమామకాలు అందించి అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి అరాచకాలు, కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ హామీలతో గద్దెనెక్కిన కేసీఆర్ రైతులను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు బదులు ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6గ్యారంటీలతో ప్రజలు జీవితాల్లో వెలుగును నింపావచ్చునని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించి షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కుటుంబ పాలనకు చరమగీతం పాడుదామని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో 24 గంటల కరెంటు అందుతుందని తెలిపారు. కేసీఆర్ వస్తే అద్దెకు ఇల్లు ఇప్పించి ఇక్కడ కరెంటు ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. తెలంగాణలో అవినీతి అరాచక పాలన కొనసాగుతున్నదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో గోపాల్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్, సురేష్‌రెడ్డి, యాదయ్య యాదవ్, రామ్ రెడ్డి, మల్లయ్య, రమేష్, భాస్కర్‌గౌడ్, గిరి యాదవ్, పర్వతాలు, రాములు, మల్లేష్ నారాయణ, నర్సింలు, శ్రీశైలం శ్రీనివాస్, పెంటయ్య ముదిరాజ్, అనసూయమ్మ, ఆమెర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ పహారాలో మల్‌రెడ్డి ప్రచారం



- సుమారు 60మంది పోలీసులు భారీ బందోబస్తు
- పోలీసుల ఆధీనంలో ఎల్మినేడు, చేర్లపటేల్‌గూడ, కప్పాడు గ్రామాలు
- ఘర్షణల నేపథ్యంలో ముందస్తు చర్యలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఎన్నికల ప్రచారం పోలీస్ పహారాలో సాగింది. చెర్లపటేల్‌గూడ, ఎల్మినేడు, కప్పాడు గ్రామాలు పోలీసుల ఆధీనంలోకి వెళ్లాయి. వారి డేగ కండ్లతో ఆయా గ్రామాలు నిండి పోయాయి. మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రచారం సాగుతున్నంత సేపు ఆయా గ్రామాల్లోని బహుల అంతస్తుల పైకి ఎక్కి ప్రచారంపై దృష్టి కేంద్రీకరించారు. 2018 ఎన్నికల్లో జరిగిన రాజకీయ ఘర్షణలతో పాటూ, ఇటీవల నామినేషన్ల సందర్భంగా జరిగిన ఇరు వర్గాల దాడుల రాళ్ల యుద్ధం నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. పైగా స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్వగ్రామం ఎల్మినేడులోనే కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం ఉండటంతో పోలీసులు మరింత జాగ్రత్తలు వహించారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఘర్షణలు సృష్టించిన ఒకరిద్దరిని పోలీసులు ముందే కస్టడిలోకి తీసుకున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రచారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు. సివిల్ పోలీసులు సుమారు 20 మంది, సీఆర్పీఎఫ్ పోలీసులు 18 మంది, స్పెషల్ పార్టీ పోలీసులు 15 మంది వరకు ఈ బందోబస్తులో ఉన్నారు. నలుగురు ఎస్ఐలు వారికి దేశానిర్దేశం చేస్తూ ప్రచారానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా నిఘా ఏర్పాటు చేశారు. దాంతో మల్ రెడ్డి ఎన్నికల ప్రచారం మొత్తం పోలీసు డేగ కండ్ల మధ్య సాగింది. ఈ సందర్భంగానే పోలీసులు గట్టిగా ఏర్పాటు చేశారు.



అభివృద్ధి, సంక్షేమంతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీజేపీ బూత్ ప్రెసిడెంట్ లొంక మహిపాల్ బీఆర్ఎస్‌లో చేరిక
- పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడి



నవతెలంగాణ-పెద్దేముల్

అభివృద్ధి, సంక్షేమ, పథకాలకు, ఆకర్షితులై బీజేపీకి చెందిన బూత్ కమిటీ ప్రెసిడెంట్ లొంక మహిపాల్ బీఆర్ఎస్‌లో చేరినట్లు పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.శనివారం మండల పరిధిలోని హన్మాపూర్ గ్రామ బీజేపీ బూత్ ప్రెసిడెంట్ లొంక మహిపాల్‌తో పాటు 30 మంది కార్యకర్తలు పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీలు చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అవడం ఖాయమన్నారు. నేడు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారాన్ని దక్కించుకున్నాలనే ఉద్దేశంతో అడుగులు తొక్కుతూ ప్రజలను మరో మారు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటే ప్రజలు నమ్మడం లేదని ఎద్దేవో చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు వెంకట్, రమాకాంత్, ప్రభు, అఖిల్, ప్రవీణ్, శ్రీనివాస్, నర్సింలు, మహిళలు లక్ష్మీ, బుజ్జమ్మ, యశోద, మల్లమ్మ, నిర్మల, అంజమ్మ గ్రామస్తులున్నారు.

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి 10రోజులే గడువు

- రాత్రింబవళ్ళు కష్టపడుతున్న అభ్యర్థులు
- తాండూరులో తారాస్థాయికి చేరుతున్న ఎన్నికల యుద్ధం
- తాండూరుకు రానున్న వివిధ పార్టీల ముఖ్య నాయకులు

నవతెలంగాణ-తాండూరు

తాండూరులో శాసనసభ ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు సర్వశక్తులను ఉపయోగిస్తున్నారు. ఎన్నికలకు ఇంకా 10రోజులే గడువు ఉంది. దీంతో అభ్యర్థులు వచ్చిందే అవకాశంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా తీవ్ర కసరత్తు చేస్తున్నారు. నియోజకవర్గాన్ని చేజారవిడుసుకో కూడదని బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఎన్నికల కసరత్తు చేస్తున్నారు. ప్రజలను, వివిధ పార్టీల నాయకులను, యువతను ఆకట్టుకునేందుకు ఎవ్వరి రీతిలో వారు ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. తాండూరులో ఎన్నికల వేడి తీవ్రంగా ఉండటంతో అభ్యర్థులు రాత్రింబవళ్ళు ఓట్ల కోసం కష్టపడుతున్నారు. అభ్యర్థులు తనదైన శైలిలో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ప్రచార కార్యక్రమాలను పూర్తి చేసుకోన్నారు. అగ్రనేతల కోసం బహిరంగ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమౌతున్నారు. తాండూరులో రాష్ట్ర స్థాయి నాయకులను రప్పించే పనిలో పడ్డారు. తాండూరులో ఈ నెల 22న సీఎం కేసీఆర్, 26న కేటీఆర్ రాన్నుట్లు సమాచారం. ఇతర పార్టీల నాయకులు తేదీలు ఇప్పటికీ ఖరారు కాలేదు. తాండూరులో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే పోటీ ఉండనుంది. తాండూరులో అగ్రనేతలతో భారీ సభలు నిర్వహించి ప్రజలను తమవైపు తిప్పుకోవచ్చని అభ్యర్థులు బహిరంగా సభలను విజయవంతం చేసేందుకు జాగ్రత్తలు తీసుకోంటున్నారు. తాండూరు నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 28 వేల 515మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 1 లక్షా 17 వేల 259 మంది ఉన్నారు. పురుషులు 1లక్షా 11 వేల 246 ఓట్లు ఉన్నాయి. తాండూరులో మహిళలు ఎక్కడ ఉంటే అక్కడే విజయం చేకూరనుంది. తాండూరు ఎన్నికల బరిలో 21మంది అభ్యర్థులున్నారు. నవంబర్ 30 న పోలింగ్, డిసెంబర్ 3న అభ్యర్థుల జయాపజయాలు తేలనున్నాయి. గతంలో ఎన్నడూ జరుగన్నంతగా రసవత్తరంగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయి.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు
- ఘనంగా స్వయం పాలన దినోత్సవం





నవతెలంగాణ-కుల్కచర్ల

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కరణం వెంకట్‌రావు మెమోరియల్ హైస్కూల్లో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఆయన మాట్లాడుతూ..ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభ వెలువడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాయి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అముదల గడ్డలో....

కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆముదాలగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కట్టుబొట్టు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు తవుర్య నాయక్, ఉపాధ్యాయులు సంతోష, అపర్ణ, ప్రవీణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో 'పైలెట్' కు పెరుగుతున్న ప్రజాదరణ

- నియోజకవర్గంలో రోహిత్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- తాండూరు బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం





నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. నియోజకవర్గంలోని ప్రజలందరి దృష్టి ఆయన పైనే ఉంది. తాండూరు అభివృద్ధి, రాజకీయాల్లో మార్పు రావాలంటే రోహిత్‌రెడ్డికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. తాండూరులో అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న కార్యక్రమాలతో అందరిని ఆకట్టుకుంటున్నారు. తాండూరులో 15 ఏండ్లుగా రోహిత్‌రెడ్డి చేసిన వివిధ రకాల సేవా కార్యక్రమాలు, రూ.1680 కోట్లతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నికల బరిలో తనదైనశైలిలో ముందుకు పోతున్నారు. కార్యకర్తలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఆయన ముందుకుపోతున్నారు. నియోజకవర్గంలో వివిధ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన శంఖారావం సభలు అనుచరుల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో మంచి జోష్ నింపాయి. బీఆర్ఎస్ ప్రకటించిన మెనిపెస్టో కూడా బాగుందని, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి దూకుడుకుతో తాండూరులో బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయం అనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

తాండూరులో కారు హోరు చేరికలు జోరు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు బీఆర్ఎస్‌లో చేరికలతో కారు స్పీడు మరింతగా జోరు అందుకుంది. తాండూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం రాత్రి పెద్దేముల మండల బీజేపీ నాయకుడు కందేనెల్లి విక్రమ్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు పార్టీలో చేరుతున్నట్టు ఆయన తెలిపారు. తాండూరు పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో బయటి వ్యక్తుల వల్ల స్థానిక కార్యకర్తలకు విలువలేదన్నారు. ఎన్నో పార్టీ కోసం కష్టపడ్డా గుర్తింపు లేదన్నారు. మరోవైపు తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భావితరానికి బంగారు బాటలు వేయాలి



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా 10 తరగతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ విషయ ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా తమ పాత్రను చక్కగా పోషించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకపోతుందన్నారు. చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఈ పాఠశాల సమయంలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా ఎం.నందిని, సాయి వర్షిత, మండల విద్యాధికారిగా వాణి, జిల్లా విద్యాధికారిగా హరివర్ధన్ రెడ్డి, కలెక్టర్‌గా సుస్మిత, విద్యాశాఖ మంత్రిగా కే.నందిని, తమ పాత్రలను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ నివాసంలో మండలం రాకొండ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు 50 మంది, పరిగి మండలం ఇబ్రహీంపూర్ గ్రామం నుండి 25 మంది కాంగ్రెస్, బీజేపీ నుండి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూజ..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి ఎంత కృషి చేశారన్నారు. దేశంలోనే నెంబర్ వన్‌గా రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయన్నారు. కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో బాలల దినోత్సవం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని కిష్టాపూర్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. వారు మాట్లాడుతూ..నేటి బాలలలే రేపటి పౌరులుగా మారి సమాజానికి సేవ చేయాలని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకుపోతుందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాలలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- చేసిన వాగ్దానాలు అమలు







నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చేసిన వాగ్ధానాలను అమలు చేస్తుందన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్, ఎలిమినేడు, కప్పపహడ్, తుర్కగూడ, చర్లపటేల్ గూడ తదితర గ్రామల్లో పర్యటించారు. ఈ ప్రచారంలో భాగంగా ఆయా గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖార్గే ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం' విడుదల చేయడం శుభ సూచకమన్నారు. అభయహస్తంలో ప్రకటించిన 37ప్రధాన అంశాలను ప్రజలకు వివరించారు. మహిళలకు రూ.500కే వంట గ్యాస్, రూ.2500 ఆర్థిక సహాయం, ఆడబిడ్డ పెండ్లికి రూ.లక్ష సహాయంతో పాటు తులం బంగారం, రూ.4వేల పింఛన్, రైతులకు రూ.15వేల రైతు బంధు, రూ.12వేలు రైతు కూలీలకు ఆర్థిక సహాయం వంటి హామీలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ ప్రజల ఆకాంక్షను కాలరాశారని విమర్శించారు. పదేళ్ల ఆవకాశం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని దివాళ తీయించారన్నారు. నమ్ముకున్న ప్రజలకు ద్రోహం చేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని చెప్పారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ ఫలాలన్ని ప్రతిఒక్కరికి అందుతాయన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, సీనియర్ నాయకులు కొత్తకుర్మ శివకుమార్, గురునాథ్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, ఎంపీటీసీ అంజనేయిలు, ఉప సర్పంచ్ నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు జడల రవీందర్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని తులేకలాన్ గ్రామానికి చెందిన యువజన నాయకులు సత్తు శశాంక్ రెడ్డి తన వర్గీయులతో కలిసి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వెంట టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ చిలుక మధుసూదన్ రెడ్డి, పార్టీ శ్రేణులున్నారు.

అభివృద్ధి పనులే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపిస్తుంది



- మహిళ నాయకురాలు పత్తి ప్రేమలత

నవతెలంగాణ-గండిపేట్

9 ఏండ్ల కాలంలో చేసిన అభివృద్ధే తిరిగి ప్రకాషన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని నార్సింగి బీఆర్ఎస్ మహిళా నాయకురాలు పత్తి చిన్న ప్రేమలతా అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీలోని 6వ వార్డులో కౌన్సిలర్ శ్రీకాంత్‌రావ్, మహిళలతో కలిసి ప్రకాషన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగిలో అభివృద్ధికి బాటలు వేసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఓట్ల సమయంలో కొత్తగా వచ్చే నాయకులను నమ్మి ఓటు వేయొద్దన్నారు. ప్రజల్లో ఉండని కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. ఎమ్మెల్యేగా తిరిగి గెలిపిస్తే పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రకాష్‌గౌడ్‌ను ఆశీర్వాదించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే ఫైనాషియల్ జిల్లాగా తమ ప్రాంతం అభివృద్ధి సాధించిందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





కసిరెడ్డితోనే కల్వకుర్తి అభివృద్ధి

- కసిరెడ్డి మాధవి నారాయణరెడ్డి
- మేడిగడ్డ తాండాలో కేఎన్ఆర్ కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

కసిరెడ్డి నారాయణరెడ్డితోనే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని కసిరెడ్డి మాధవి రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి శనివారం మండలంలోని మేడిగడ్డ తాండా గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో విద్య వైద్యం ఉపాధి రంగాల బలోపేతం కావాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. ప్రచారంలో భాగంగా రొట్టెలు చేస్తున్న మహిళలకు మాధవి రెడ్డి సహకరించారు. అంతకు ముందు ఎంపీపీ అనిత విజయ్ తదితరులు ప్రచార నిమిత్తం తాండాకు తొలిసారి విచ్చేసిన మాధవి రెడ్డిని గిరిజన సాంప్రదాయ దుస్తులతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, ఉపసర్పంచ్ మల్లేష్, రవీందర్ నాయక్, విజయ్ రాథోడ్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

- ఓటర్ స్లిప్పులు పంపిణీ
- నోడల్ అధికారి శరత్ చంద్ర

నవతెలంగాణ-గండిపేట్



ఈ నెల 30న నిర్వహించే పోలింగ్‌లో మీ యొక్క ఓటును ప్రతి ఒక్కరూ వేయాలని నోడల్ అధికారి బి. శరత్‌చంద్ర తెలిపారు. శనివారం బండ్లగూడ మున్సిపాలిటీలో బీఎల్ఓలు, మున్సిపల్ అధికారులతో కలిసి ఇంటింటికి ఓటర్ స్లిపులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి (కలెక్టర్) ఆదేశాల మేరకు ఓటర్ స్లిపులను ఇంటింటికి తిరిగి అందిస్తున్నట్టు తెలిపారు. బండ్లగూడలోని ఫిరంచెరువు, హైదర్షాకోట్, బండ్లగూడ ప్రాంతాల్లో నోడల్ అధికారి పర్యటిస్తూ బీఎల్ఓలను అప్రమత్తం చేస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 22 తేది వరకు ఓటర్ స్లిపులను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు, బీఎల్ఓలు, సెక్టార్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశ్‌గౌడ్ గెలుపు..అభివృద్ధికి మలుపు

- ఈ సారి లక్ష మోజార్టీతో గెలిపిస్తాం
- సహాకార సంఘ వైస్ ఛైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ నియెజకవర్గంలో ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయమన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీలోని ఆయన మాట్లాడుతూ నాల్గోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో తిరుగుతున్న కొత్త నాయకులను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలు అమలుకు సాధ్యం కావన్నారు. సమస్యలు పరిష్కరించే నాయకుడిని గెలిపించాలన్నారు. రాజేంద్రనగర్ గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. నియోజక వర్గంలో బీఆర్ఎస్‌తోనే నార్సింగి, మంచిరేవుల, బండ్లగూడ మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయన్నారు. మరోసారి ప్రజా సంక్షేమానికి పట్టం కట్టాలన్నారు. 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

జోగేంద్రకుమార్‌కు అశ్రునివాళి

విశ్రాంత సైనికులు ప్రభుదాస్,గురునాథ్ రెడ్డి

నవతెలంగాణ-దోమ



మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో శనివారం అమర జవాన్ జోగేంద్ర కుమార్ కు అశ్రునివాళి నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత సైనికులు గురునాద్ రెడ్డి, ప్రభుదాస్ మాట్లాడుతూ శుక్రవారం బడేగోబ్రా పోలింగ్ బూత్ జిల్లా గరియా బంద్ చత్తీష్‌గఢ్ ఎలక్షన్ విధులకు వెళ్లి నక్షల్స్ పెల్చిన బాంబు పెళుల్లో ప్రాణాలు కోల్పోయిన ఐటిబిపి జవాన్ జోగేంద్ర కుమార్ అమరుడవ్వడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ రక్షణ కొరకై ప్రాణాలు సైతం లేక్క చేయడం లేదన్నారు. లక్ష్మయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో తన ప్రాణాలు కోల్పోయిన జోగేంద్ర కుమార్ మృతి దేశానికి తీరని లోటని,దేశ సేవకై ఎండ,వానలను కూడా లెక్క చేయడం లేదన్నారు. అనంతరం కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బోయిని లక్ష్మయ్య,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈ.గోపాల్ గౌడ్,కోఅప్షన్ మెంబర్ ఖాజా పాషా, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం

- మాజీ ఎంపీ మంద జగన్నాథం

నవతెలంగాణ-ఆమనగల్



ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమనగల్ పట్టణంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ అనే భేదాభావం లేకుండా రాజకీయాలకు అతీతంగా ఆపద అంటే అక్కున చేర్చుకొనే స్వాభావం కల్గిన కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, అబ్దుల్ ఖాదర్, ఖాదర్ ఖాద్రీ, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం, రహీం, కరీం, రవీందర్ నాయక్, తాలూకా ప్రధాన కార్యదర్శి అలీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న గెలుపు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలి



- ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్
- గంట్లవెల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-షాద్‌నగర్

అంజన్న గెలుపుకోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్ అన్నారు. గంటల వెల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అం దరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తున్న షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను మరోమారు గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఎన్నికలకు మరో 13రోజుల సమయం మాత్రమే ఉందని, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి అంజన్నను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ఆయా పార్టీలకు ఓటు వేసి తమ ఓటును వృథా చేసుకోవద్దన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని అన్నారు. సామాన్య ప్రజలను బీఆర్ఎస్‌లో భాగస్వామ్యం చేసి ప్రగతి ఫలాలు అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-చందానగర్

చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గుర్తు తెలియని శవం లభ్యమైందని ఎస్ఐ నాగేశ్వర్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లాపూర్ నుండి గోపన్‌పల్లి తండా మెయిన్ రోడ్డులోని వజ్రం ఆస్టర్ హెూమ్స్ సమీపంలో ఫుట్‌పాత్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అతని వయస్సు సుమారు 40-50 సంవత్సరాలు ఉంటుంది. అతను భిక్షగాడు, అనారోగ్య కారణాల వల్ల మరణించి ఉండవచ్చు. ఇప్పటి వరకు అతని వివరాలు తెలియరాలేదు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కొండాపూర్ డివిజన్‌లో జోరుగా ప్రచారం

- కార్పొరేటర్ హమీద్ పటేల్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదా పూర్ విలేజ్, విట్టల్‌రావునగర్, పత్రిక నగర్ కాలనీలలో కార్పొరేటర్ హమీద్‌పటేల్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభి వృద్ధి సాధ్యం అన్నారు. శేరిలింగంపల్లిలో మరోసారి గాంధీని గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఆదిల్ పటేల్, జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్, సెక్రటరీ జె. బలరాంయాదవ్, పార్టీ నాయకు లు మల్లెల శ్రవణ్, కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్, ఎన్ రూపారెడ్డి, గౌరీ, మీనా భి, సురేష్ యాదవ్, గోపాల్ కృష్ణ, వెంకట్‌రెడ్డి, మంగమ్మ, రవి శంకర్ నాయక్, తిరుపతి యాదవ్, గిరిగౌడ్, యాదగిరి, అబేద్ అలీ, రామ స్వామిగౌడ్, రవిగౌడ్, సత్యం గౌడ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ 108 డివిజన్ పరిధిలో సుభాష్ చంద్రబోస్ నగర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు పూర్తిగా కా లిపోవడంతో పాటు ఇంట్లో దాచుకున్న దాదాపు రూ.3 లక్షలు కాలిపోయా యి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఏ-బ్లాక్ అధ్యాక్షులు ఇలియాస్ షరీఫ్ సూచనల మేరకు శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మిని ప్రియదర్శి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆసిఫ్‌పటేల్, రంగారెడ్డి జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సమీర్ షరీఫ్, రాంచందర్‌గౌడ్‌లు హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.





ప్రజల్లో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

- ఏ నోట విన్న ప్రసాద్ గెలుపు ఖాయం అంటున్న జనం

నవతెలంగాణ వికారాబాద్ ప్రతినిధి

ప్రజల్లో రోజుకు కాంగ్రెస్‌పై ఆదరణ పెరుగు తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్‌పై ప్రజలకు విశ్వాసం పెరుగుతుం దని పరిశీలకులు భావిస్తున్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఎవరిని అడిగిన కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు ఖాయం అనే టాక్ ఎక్కువగా వినిపిస్తుంది. ఏ నోటా విన్న గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు ఖాయం అనే చర్చ జరుగుతుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ ఎక్కువైంది. ప్రజల్లో రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుండడం, ఎక్కడికి వెళ్లిన ప్రజలు నీరాజనం పలుకుతుండంతో వికారాబాద్ రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి.

నియోజకవర్గంలో వికారాబాద్, ధారూర్, మో మినిపేట్, కోటపల్లి, బంట్వారం, మర్పల్లి మండలాల తోపాటు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటుంది.





బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎంపీ రంజిత్ రెడ్డి రంగంలోకి దిగడంతో గాలి మొత్తం ఎమ్మెల్యే ఆనంద్ వైపు మళ్ళింది. దాంతో అలెర్ట్ అయిన కాంగ్రెస్ శ్రేణులు నాటి నుండి ఎక్కడ తగ్గేదే లేదు అన్నట్లుగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నిజానికి ప్రచారంలో రెండు పార్టీలు దూకుడుగా ముందుకు వెళ్తు మేము గెలుస్తాం అనే ధీమాలో ఉన్నారు.

గత గురువారం వికారాబాద్, మర్పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్ షో పార్టీ శ్రేణుల్లో మంచి జోష్ వచ్చి నప్పటికీ, గడ్డం ప్రసాద్ పై గెలుపు అంత ఈజీ కాదు అనే ఆలోచనలోనే ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తున్న ట్లు పార్టీ నాయకులు అంటున్నారు. ప్రస్తుతానికి గెలుపు నీదా..? నాదా..? అన్నట్లుగా ఉంది. రెండు సార్లు ఓడిపోయినా ప్రసాద్ కుమార్ కు ఈ ఒక్కసారి అవకాశం ఇద్దాం అనేలా ప్రజలు బహిరంగంగానే చెబుతున్నా చర్చ జరుగుతుంది.

కేటీఆర్ వ్యాఖ్యలతో మరింత సింపతీ పెరుగుతుందా..?

గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. ఇక్కడ ఉన్న ఓ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్‌లో గెలిచి మా బీఆర్ఎస్ వస్తానని ప్రచారం చేస్తున్నాడంట, వేరే పార్టీలో గెలిచే వాళ్ళు మాకు వద్దు అంటూ సెటైర్ వేశాడు. దానికి స్పందించిన ప్రసాద్ కుమార్ మంత్రి కేటీఆర్ కు ఘాటైన సమాధానం ఇస్తున్నారు. 'ఎక్కడ ప్రచారానికి వెళ్లిన మీరు మీ తండ్రి కేసీఆర్ రూ.100 కోట్ల డబ్బులు, మంత్రి పదవి ఇస్తాను అన్న రాని నేను ఇప్పుడు ఎందుకు వస్తాను..? కేవలం మీ పార్టీ అభ్య ర్థిని గెలిపించుకోవడానికి నా పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు. వెంటనే ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే నీది మీ తండ్రి కేసీఆర్ చరిత్ర మొత్తం తీసి బయట పెడతా' అని గడ్డం ప్రసాద్‌కుమార్ హెచ్చరించారు. ఏది ఏమైనా చివరికి వికారాబాద్ నియోజకవర్గంలో ప్రజలు ఎవరికి అధికారం కట్టబెడతారో తెలియాలి అంటే డిసెంబర్ 3వ తేదీ వరకు ఆగాల్సిందే.



వ్యక్తిగతం నుంచి వ్యవస్థగా మార్చడమే రావిశాస్త్రి రచనల ఉద్దేశం

- ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజలు సమాజంలో ఆత్మన్యూనతతోను, పిరికిత నంతోను బతికేలా చేయడంలో ఆధిపత్య భావజాలమే ప్రధాన కారణమని, దాన్ని పోగొట్టుకోవాలంటే ఒంటరిత నంతో జీవించడం కంటే వ్యక్తిగా కంటే వ్యవస్థగా జీవిం చడం వల్లనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ప్రబోధిం చడమే లక్ష్యంగా రావిశాస్త్రి తన రచనలన్నింటినీ కొనసాగించారని హెచ్‌సీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వ రరావు అన్నారు. ఎం.ఏ.తెలుగు విద్యార్థుల అధ్యయనంలో భాగంగా శనివారం రావిశాస్త్రి 'అల్పజీవి' నవల: విద్యార్థి సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అల్పజీవి నవల ద్వారా రావిశాస్త్రి రచనాశిల్పం, వస్తువు, పాత్రలు, మనస్తత్వ చిత్రణ, నా మౌచిత్యం, భావజాలం వంటి అనేక కోణాల్లో పత్రాలు సమర్పించవచ్చని ఆచార్య దార్ల వివరించారు. నన్నయ్య, పాల్కురికి సోమన, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, పెద్దన, శ్రీకృష్ణదేవరాయలు, మొల్ల, కాళోజీ మొదలైన పేర్లతో వివిధ గ్రూపులుగా వర్గీకరించుకొని విద్యార్థులు



సదస్సులో పత్రాలు సమర్పించారు. అశ్విని, దుర్గాభ వాని, నవ్య, శాంతా సిన్హానివేదిత, శ్రీలత, రమేష్, వెం కటాద్రి, అనిల్, తేజేశ్వరరావు, అంజి,రాకేష్ తదితరులు పత్రాలు సమర్పించారు. సదస్సు నిర్వహణ, పత్రస మర్పణ, సమయపాలన, చర్చలు చేయడం, ప్రశ్నలు, దానికి చెప్పే వివరణలు, సమాధానాలు వంటి అనేక అంశాలను ఈ సదస్సు వలన తెలుసుకోగరిగామని విద్యార్థులు పేర్కొన్నారు. ఇటువంటి సదస్సులు తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తాయని, తమలో ఆత్మవిశ్వాసం కలిగిస్తాయనీ, విస్తృతమైన అధ్యయనా సక్తిని కలిగిస్తాయని సదస్సులో పాల్గొన్న విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- బీఆర్ఎస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మియాపూర్

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని బీఆర్ఎస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి చంద్రశేఖ ర్‌రెడ్డి అన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాయదుర్గంలోని ఎంఎస్ కన్వెన్షన్స్‌లో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శేరిలింగంపల్లి ఇన్ చార్జి కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టప డి పనిచేయాలన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచిం చారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు పై ఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గణేష్ ముదిరాజ్,శ్రీను పటేల్, గచ్చిబౌలి డివిజన్ ప్రెసిడెంట్ రాజునాయక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి
- ఆమనగల్, కడ్తాల్‌లో పోలీసుల కవాతు



నవతెలంగాణ-ఆమనగల్

రాబోయచే ఎన్నికల్లో నిర్భయంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆమనగల్, కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు మైసిగండి తదితర గ్రామాల్లో పోలీసు బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ నారాయణరెడ్డి హాజరై మా ట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన గ్రామాల్లో పోలీసు బలగాలు కవాతు నిర్వహించి స్వేచ్ఛా వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వారిని చైతన్య పరుస్తున్నట్టు తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభా లకూ లొంగకుండా తమ ఓటును వినియో గించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీలు రామ్ కుమార్, నర్సింహ రెడ్డి, షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి, ఆమనగల్ కడ్తాల్ సీఐలు వెంకటేశ్వర్లు, శివ ప్రసాద్, ఎస్ఐలు బాల్ రామ్, హరిశంకర్ గౌడ్, సీఐఎస్ఎఫ్, ఏఆర్ బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో కాంగ్రెస్ గుండెల్లో గుబులు..

- కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం
- కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- రానున్న రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయనీ, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇబ్రహీంపట్నం మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్ అధ్యక్షతన మండల పరిధిలోని అగాపల్లి, కగజ్‌ఘాట్, జపాల్, అస్మతపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు, పలు రకాల సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించినట్టు తెలిపారు. ముఖ్యంగా రైతులకు సాగునీరు, ఇంటింటికీ తాగునీరు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మొదలుగు వాటితో పాటు, అనేక ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచారనీ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో గుబులు రేపిందన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 400 గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం, నెలా రూ. 3వేలు, ఆసరా పింఛన్లు విడతల వారీగా రూ.3వేల నుంచి రూ.6 వేలకు పెంపు, వికలాంగులకు రూ.6 వేలు, ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు పంపిణీ, గృహలక్ష్మి పథకంతో ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు, ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. 15 ఏండ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న తాను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్నీ రంగాలలో అభివృద్ధి చేసినట్టు చెప్పారు. పదేండ్లుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు లబ్దిదారులకు నేరుగా అందజేస్తున్నట్టు వెల్లడించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివద్ధికి మరింత కృషి చేస్తామని హామీనిచ్చారు. అంతేగాక నియోజకవర్గంలోని కొంగర కాలాన్‌లో ఫాక్స్ కార్న్ కంపెనీ ఏర్పాటు, తాళ్ళపల్లి గూడలో నూతన పరిశ్రమ ఏర్పాటు, రంగాపూర్ నక్షత్ర శాల పరిసర ప్రాంతాల్లో సాంకేతిక యునివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించి, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జటోత్ నర్మదలచ్చిరాం, మండల



ప్రధాన కార్యదర్శి కాట్రోత బహదూర్, పీఏసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ దండేటికార్ రవి, బీఆర్ఎస్ నాయకులు పల్లె జంగారెడ్డి, చింతక్రింది చక్రపాణి, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా, గంట విజయ్, ఎసీ సెల్ మండలాధ్యక్షులు నల్ల ప్రభాకర్, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి చింతక్రింది వీరేష్, సర్పంచ్ లు గోసుల జంగయ్య యాదవ్, పి.అండాలు వెంకటేష్, నౌసు ప్రవీణ్ కుమార్, పల్లాటి బాల్‌రాజ్, ఎంపీటీసీలు నర్సింగ్, అనిత వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనను తరిమికొట్టండి

- చేవెళ్ల సర్పంచ్ శైలజారెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తే కష్టాలు తప్పవని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని మండల పరిధిలోని ఊరెళ్ళ, మొండివాగు, గుండాల, సాయి రెడ్డిగూడ, లక్ష్మిగూడ తదితర గ్రామాల్లోని పలు కాలనీలలో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు



వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్‌గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పెంటయ్యగౌడ్, చేవెళ్ల ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

10 11







ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ప్రచారంలో దూసుకుపోతున్న సీపీఐ(ఎం) నాయకులు
- ప్రజల నుంచి వస్తున్న ఆదరణ

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని నల్లవెల్లి, చిన్నతుండ్ల, కుర్మిద్ధ, సింగారం, మంతన్ గౌరెల్లి, నంది వనపర్తి, చింతపట్ల, మేడిపల్లి, నానక్ నగర్, కొత్తపల్లి, నల్లవెల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు శనివారం ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలంతా సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను గెలిపించాలని కోరారు. ప్రజలకు సీపీఐ(ఎం) చేసిన ఉద్యమాలు, పోరాటాలు, సాధించిన ఫలితాలను ఓటర్లకు వివరించారు. నిత్యం పేద ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా అభ్యర్థిని అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం)నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ నాయకులు దుబ్బాక రామచందర్, పి.అంజయ్యలు ప్రజా పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం) పార్టీకే ప్రజలంతా పట్టం కట్టాలని కోరారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బూర్జువా పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మన్నగూడ సర్పంచ్ మండల భాషయ్య, ఉప సర్పంచ్ పాండు, సీపీఐ(ఎం)మండల కమిటీ నాయకులు తావునాయక్, చందునాయక్, శ్రీమన్నారాయణ, ఎమ్మే చంద్రయ్య, మస్కు అరుణమ్మ, జంగయ్య, బంటి, తదితరులు పాల్గొన్నారు.









కొట్లాడి తెచ్చుకున్న బీఆర్ఎస్‌కే ఓటేద్దాం

- బీఆర్ఎస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య





నవతెలంగాణ-ఆదిభట్ల

కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధిలో యాభై ఏండ్లు వెనుక బడుతామనీ ఆలోచించి ఓటు వేయకపోతే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు ఓటేద్దామని బీఆర్ఎస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య అన్నారు. శనివారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని సాహెబ్‌గూడ, పటేల్‌గూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయంలో ఇరవై నాలుగు గంటలు కరెంట్ అందించి, తాగునీరు, పింఛన్లు, రైతుబంధు వంటి పలు సంక్షేమ పథకాలతో పాటు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారని మౌనిక సుధాకర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం రవీందర్, కార్యకర్తలు గజ్జెల లక్ష్మి, గుండ్ల నరసింహ, వెంకటేష్, దర్శన్, రాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు నాంది

- ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- గున్‌గల్, గడ్డమల్లయ్యగూడ ఎన్నికల ప్రచార రోడ్ షో



నవతెలంగాణ-యాచారం

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు నాందిగా నిలుస్తాయని ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్, గడ్డమల్లయ్య గూడ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచార రోడ్ షోను నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలంతా డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గడ్డమీద గులాబీ గెలుపును ఆపేతరం అని ఎవ్వరికీ లేదన్నారు. ఏ ఊరికి పోయినా ఎన్నికల ప్రచారంలో ప్రజలంతా తమకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా అభివృద్ధి వైపే ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు ప్రజలంతా నమ్మవద్దన్నారు. గులాబీ పాలనలో గ్రామాలు, తండాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ ఓటర్లంతా తమకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాష, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ కాశమల్ల ఇందిరా, ఉప సర్పంచ్ కిరణ్ యాదవ్, నాయకులు అచ్చన రమేష్, గడ్డ మల్లయ్య, గూడ నాయకులు యార జంగయ్య, అచ్చన దానయ్య తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యేగా అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలి





- చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను గెలిపించి, చేవెళ్ల నియోజకర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మార్పల్లి మాలతి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని ఊరేళ్ల, మొండివాగు, చేవెళ్లలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచార కార్య క్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. అభివద్ధిలో దూసుకు పోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, సులోచన్ ఆంజ నేయులుగౌడ్, గాయత్రి గోపాలకృష్ణ, రహి మాబేగం, లక్ష్మి సత్యనారయణ, కేసారం శ్రీని వాస్ యాదవ్, వెంకటయ్య, నడిమొళ్ల లావణ్య శంకర్, నరహరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జంగారెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణచారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎదిరే రాములు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ యాదగిరి, ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, నాగుల్ రెడ్డి, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ బో పాఠశాలలో సంచార గ్రంథాలయం ఏర్పాటు



నవతెలంగాణ-మాడ్గుల

రోజురోజుకూ మారుతున్న సమాజంలో భవిష్యత్‌ను తీర్చిదిద్దాలంటే పుస్తక పఠనం ముఖ్యమని రెయిన్ బో పాఠశాల డైరెక్టర్ మమతాపురం జగన్ అన్నారు. మండలంలోని కొత్త బ్రాహ్మణపల్లి పాఠశాలలో సంచార గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలే కాకుండా ఇతర సాహిత్య, సామాజిక, చరిత్ర, వికాస పుస్తకాలను అందించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. చదువుపై ఆసక్తి, సమాజంపై అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎమ్మెస్కో బుక్స్ విజయవాడ వారి సహకారంతో పాఠశాలలో సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు అనేక పుస్తకాలను పరిచయం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆసక్తిగా తిలకించి నచ్చిన పుస్తకాలు తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి, ప్రిన్సిపాల్ శ్రీకుమార్ జగన్ మంతాపురం అభినందనలు తెలిపారు.

మహిళా హత్య కేసును చేధించిన ఫార్మాసిటీ పోలీసులు

- అప్పు ఇవ్వలేనందుకే హత్య చేసిన నిందితుడు
- వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నిందితుడు
- పోలీసులను అభినందించిన డీసీపీ, ఏసీపీ

నవతెలంగాణ-యాచారం

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ముచ్చర్ల సమీపంలో మహిళా హత్యకు గురైన విషయం పాఠకులకు విధితమే. అయితే శుక్రవారం యాచారం మండలం కుర్మిద్ధ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు పట్టుబడ్డాడు. గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు మంచాల మండలం, జాపాల గ్రామానికి చెందిన మృతురాలు మంథని యాదమ్మ కేసును ఛేదించారు. సీఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన నిందితుడు బత్తోజు సందీప్ కుమార్ తండ్రి భూషణ్ (30) మాన్య గూడ దగ్గర ఓ ప్రయివేట్ స్కూల్లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నిందితుడికి రూ.4 లక్షలకు పైగా అప్పు ఉంది. ఈ అప్పును ఎలా తీర్చాలని సందిగ్ధంలో పడ్డాడు. అయితే ఈనెల 14వ తేదీన జాపాల గ్రామానికి చెందిన మృతురాలు మంథని యాదమ్మ తుర్కయంజాల్ కరెంటు ఆఫీసులో విధులు ముగించుకొని మన్నెగూడ బస్టాండ్ దగ్గర సాయంత్రం 4:40 గంటలకు వచ్చి నిలబడింది. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన నిందితుడు సందీప్ కుమార్ (టీఎస్ 08 ఈఎం 9685) కారుతో అక్కడే ఆలోచిస్తూ ఉన్నాడు. ఆమె అక్కడికి రాగానే నిందితుడు నేను కూడా ఊరికి వెళ్లుతున్న వస్తావా అని తన వాహనంలో ఎక్కించుకొని శేరిగూడ, ఎలిమినేడు, తిమ్మాపూర్, నాచులూరు, అక్కడి నుండి కందుకూరు వెళ్లే మార్గంలో నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఆమెతో నిందితుడు మాట్లాడుతూ నాకు అర్జెంటుగా డబ్బులు కావాలని, వేరే వారికి చెల్లించాలని చెప్పాడు. మృతురాలు తన దగ్గర లేవని తేల్చి చెప్పగా, నిందితుడు సందీప్ కుమార్‌నీ మెడలో ఉన్న బంగారం ఇవ్వమని బలవంత పెట్టాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్యలో గొడవకు దారి దారి తీసింది. దీంతో మతురాలు యాదమ్మ గట్టిగా వాదించడంతో ఈ విషయం ఎక్కడ బయట పడుతుందోనని ఆమెను గొంతు నులిమి హత్య చేశాడు. మృతదేహంతో నిందితుడు కారులో గంటసేపు చెక్కర్లు కొట్టాడు. ఆమె చనిపోయిన తర్వాత కందుకూరు మండలం ముచ్చర్ల దగ్గర నిర్మానుషంగా ఉన్న వ్యవసాయ పొలంలో పడేశాడు. ఇంతటితో ఆగకుండా కడ్తాల దగ్గర ఉన్న పెట్రోల్ బంకులో బాటిల్ పెట్రోల్ ఆమె మృతదేహంపై పోసి నిప్పంటించాడు. ఈ ఘటనపై ఫార్మా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేసి నిందితుడిని పట్టుకుని రెండు రోజుల్లో ఈ హత్య కేసును ఛేదించారు. మృతురాలికి సంబంధించిన బంగారు ఆభరణాలు ఒక పుస్తెలతాడు, ఒక లాకెట్, నాలుగు గుండ్లు, చేతికి ఉన్న రెండు ఇత్తడి గాజులు, బంగారి కమ్మలు, ఫోను, ఆమె హ్యాండ్ బ్యాగ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్ చేసి ఫార్మా పోలీసులు జైలుకు పంపారు. ఈ కేసును చేధించిన పోలీసులను మహేశ్వరం డీసీపీ, ఇబ్రహీంపట్నం ఏసీపీ అభినందించారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- భీంభరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపిద్దాం
- గ్రామ సర్పంచ్ ధూది ప్రవీణ్ కుమార్
- ఆరు గ్యారెంటీలు పక్క అమలు చేస్తాం
- మేడిపల్లిలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-మొయినాబాద్

బీఆర్ఎస్ పందేండ్ల పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మేడిపల్లి గ్రామ సర్పంచ్ ధూది ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీగా హామీలు అమలు చేస్తామని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పూటకో పథకంతో మోసపూరిత వాగ్దానలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి రాష్ట్ర ప్రజలను మభ్యపెటేందుకు ప్రయత్నిస్తున్నా, ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాలు, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో పథకాలతో ప్రజలను ఆశపెట్టి, అధికారం రాగానే అమలు చేయడంలో విఫలమైయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామని ఇంటింటి ప్రచారంలో ఆయన హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులున్నారు.